**ఆమెకు అపురూప సౌందర్యం వుంది, అంతులేని సుఖజీవితాన్ని అనుభవిస్తోంది! అయితే వాస్తవ స్థితి?**

**"ఓలమ్మోలమ్మో! అన్నీ దోసీసుకున్నాడమ్మో! నాను అనుకున్నంతా సేసీసినాడమ్మో...." గుండెలు బాదుకుంటోంది సింహాచలం.**

"ఏటే ఏటయ్యిందేటి?" అంది అక్కడే బట్టలుతుక్కుంటూ అప్పలనర్సి

"ఇంకేటి సెప్పనే అప్పా! ఈ నంజికొడుకు డిబ్బీ పగలగొటేసినాడప్పో! దాపెట్టి డబ్బులన్నీ అట్టుకెలిపోనాడప్పో!" రాగాలు తీస్తోంది సింహాచలం.

కిటికీ కర్టెన్ పక్కకు లాగి చూశాను. క్రింద సింహాచలం రాగాలాపన చేస్తోంది. గుండెలమీద అరచేత్తో బాదుకుంటోంది. అసలు డబ్బులు పోయినందుకన్నా, గుండెల మీద కొట్టుకునే బాధకే అది అలా ఏడవగల్గుతోందని అనిపించింది నాకు.

"ఈడి జిమ్మడ! ఈణ్ణి గోతిలో ఎట్ట గోతిలో సచ్చినోడంట. గోతిలో సచ్చినోడు! నన్ను బుగ్గి సేసీవరకూ యిలాగిలాగే తినీసేత్తడు! నన్ను సంపీసీతన్నాడప్పో! నాను బతకనేనే అప్పో!"

అప్పలనర్సి ఒక చూపుచూసి దాని పని అదిచేసుకుంటోంది అవతలగుడిసెలోంచి పైడితల్లి – అడ్డపొగేస్తున్నదల్లా వొచ్చింది – నోటిలో చుట్ట చేత్తో పుచ్చుకుంటూ.

"వొలే. ఏటే ఆ పూనకాలు? ఏటయిపోనాదో ఏటో అనీసుకుని బేగి ఎలిపొచ్చీసినా పొయ్యిమీన వణ్ణొదిలీసీసి! ఏటయినాదేటి?" గాబరాగా అడిగింది.

కంగారుగా పరుగెట్టుకు రావడంవల్ల పైటపైనె గుండెలు కొట్టుకొంటున్నట్లుంది.

"ఏటుంటాదేటి? రోజూ యవ్వారవేఁ! దానికేనా సిగ్గూ నజ్జుండాల! ఇనీసే నానికి మనికీనా సిగ్గు నజ్జుండాల! ఏటుంది! సివాద్రి డబ్బులెత్తు కెలిపోనాడంత!" అప్పలనర్సి హావభావాలకు అనుగుణంగా ముక్కున నత్తు కదుల్తోంది.

"ఓలమ్మ. దీనికే గుండెదర గొట్టీసినవ్ గంద! గుంటముండ! ఆ నంజి కొడుకు నమ్మిమ్మి సచ్చిపోయే! నానెపుడో సెప్పేనుగదే. ఆడుత్త నంజికొడుకే అని!"

తాపీగా మండే చుట్ట ఓసారి దులిపి నోట్లో పెట్టుకుంది పైడితల్లి. "మొన్నోపాలి ముంతలో డబ్బట్టికెలిపోనాడు కదప్ప! అంతకు మునుపు సేటకింద మేక్కు తగిలిచ్చిసెటిన నల్లల్తావళం ఎత్తికెలిపోనాడు కదప్ప మొన్న నిదరొతూంటే ముక్కుపుడక తిప్పేసుకుని ఎలిపోనాడా తాగేసీ వొచ్చీకా. ఒటీసినాడప్పా. యీపాలెప్పుడూ దొంగపని సెయ్యనని. ఇప్పుడు సూడు మళ్ళా ఏటి జేసినాదో!"

"ఎన్టీవోడి సినేవా సూద్దారని.... దాసుకున్నానె అప్పా!"

ఆఖరు మాట అనేటప్పుడు దుఃఖం పొంగివచ్చింది. "పోయే గుంటనంజ! మొగోణ్ణే నమ్మి సెడని ఆడనంజి ఏ దిక్కు నుందో సూపిచ్చు. సూపిచ్చవే గుంటా, సూపిచ్చు! ఏడేడు లోకాల్నువు దిరుగు. ఆడజలమే అంత! అందుకే సెప్పేను. ఆడు నమ్మనానికిపనికొచ్చేవోడు కాదేయమ్మి. ఒగ్గీసివే ఆణ్ణని!"


"ఒటేపిచ్చుకునీసీనని కులికీ సేయ్‌కే ఎదవకాన. మొగోడు ఒట్టేసినాడంతే బెమ్మొసురుడు నెత్తిమీన సెయ్యేసినట్టే గంద! తాగుబోతు నంజికొడుకు వొటేసీడంత – బొట్టిముండ నమ్మీసిందంత! మా సెడ్డ వొట్టుని మా సెడ్డ వొట్టూ!"

రవికలోని పైట ఓ సారి జాడించి దులిపి మళ్ళీ ఏసుకుని. తన గుడిసెలోకి వెళ్ళిపోయింది.

విండో కరెన్ పూరిగా లాగేసి– మళ్ళీ బెడ్ మీద వాలాను. విసుగ్గా వుంది.

చదివి చదవీ– మేగజైన్సన్నీ–విసుగు పుడుతోంది. ఉండి వుండీ కిటికీ తెరిస్తే వీళ్ళ జీవితాలే నాకు కాలక్షేపం. ఆయనెప్పుడో–ఎప్పుడోగానీ యింట్లోవుండరు. ఊరికి కాస్త దూరంగానే ఈ మేడ. అందరూ అద్దాలమేడ అంటారు-కట్టారు. దీన్ని కట్టడానికి ఏ మూడు లక్షలో అయివుంటుంది. అధునాతనమైన అనేక సౌకర్యాలు. సినిమా సెట్టింగులాటి యిల్లే! అయినా అందులో నేనొక్కదాన్నే వుండాలి. పనిమనిషీ. వంట మనిషీ ఏమ్మాటలుంటాయి వీళ్ళతో?

ఎదురుగా ఓ అరడజను గుడిసెలున్నాయి. అవి పీకేయించాలని మా ఆయనలాంటి వాళ్ళకో దురుద్దేశం వుందిగానీ. దీనిమీద వేస్టుచేసే టైంలో




మరికొంత లాభసాటి వ్యాపారాలు చేసుకో వచ్చని ఆగిపోయారు.

వాళ్ళే లేకపోతే, అమ్మో ఒంటరితనంతో నాకు పిచ్చెక్కిపోదూ! తీరికైనపుడల్లా అసలు నాకంతా తీరికే- వాళ్ళని పరిశీలిస్తూ వుంటాను.

పద్దెనిమిదేళ్ళది సింహాచలం. మొగుడు పివ్వాడి. రిక్షా లాగేసి పగలల్లా, వచ్చిందల్లా తాగేసి రాత్రల్లా, పెళ్ళాన్ని తన్నో తిట్టో, నిద్రపోతాడు. ఆ రోజుకి ఏడుస్తుంది. మళ్ళీ తాగనని ఒట్టేయగానే

# ది కేస్

## లలితామన్నెం



నమ్ముతుంది వాడిని. సాయంత్రానికి అదే గొడవ- మళ్ళీ తిట్లూ- ఒట్లూ.

పైడితల్లి ఫ్రీ బర్డ్. మొగుణ్ణి పీలేర్లో తన్ని మరీ వదిలేసొచ్చానని చెబుతుంది. ఒక్కతే- అక్కడే- సెంటర్లో కిళ్ళీబడ్డీ నడుపుతోంది. దాని జీవితం- దానియిష్టం. ఒకరి అధీనంలో- అదీ మగవాడి అదీ

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# 'కాన్వెంటు చదువుల వ్యామోహం'

## 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు వ్యాసరచన పోటీ!

1947 లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1951 లో ఆంధ్ర రాష్ట్రావతరణతో భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణ ఏర్పడిన పిదప, తమిళనాడులో ద్రవిడ కజగం ఉద్యమం, తమిళ భాషా సంస్కృతుల పునరుజ్జీవనోద్యమంగా విలసిల్లగా, హిందీ రాష్ట్రాలలో రాష్ట్రభాషగా హిందీ ఉద్యమం విపరీతమైన ఉధృతిని సాధించగా, అందరం ఆంగ్ల భాషకు కాలం చెల్లిందని అనుకున్నాం. అయితే మద్రాసులో కొంతమంది హిందీని ప్రతిఘటించడానికి ఆంగ్ల భాషను అడ్డు వేసుకుని పోరాడక పోలేదు.

కాని, 1982 నాటికి మన రాష్ట్రంలో, ఇంకా ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటి? కాన్వెంటు చదువుల పేరిట ఇంగ్లీషు చదువులపై విపరీతమైన వ్యామోహం పెరగటానికి కారణం ఏమిటి? మన రాష్ట్ర ప్రభుత్వం ఒక చెంపను తెలుగును అధికార భాషగా చేయటానికి కృతనిశ్చయాన్ని కనబరుస్తూ ఉండగా- మన మంత్రులు, మన ఆఫీసర్లు, మన ఉద్యోగుల పిల్లలంతా ఎక్కడ ఏ స్కూళ్ళలో చదువుతున్నారు? ఈ కాన్వెంటు చదువుల వ్యామోహం విపరీతంగా పెరగటానికి హేతుబద్ధమైన కారణాలేమైనా ఉన్నాయా?

ఈ విషయమై ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక పాఠకలోకానికి ఒక వ్యాస రచన పోటీని నిర్వహింప నిశ్చయించింది.

**మొదటి బహుమతి రు. 300/-**

**రెండవ బహుమతి రు. 200/-**

**వ్యాస రచన పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :**

1. వ్యాసాలు తెలుగు వ్యావహారికంలో సుమారు నాలుగు అరఠావులకు మించకుండా వుండాలి.
2. ఇది తమ స్వీయ రచన అనీ, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి వ్యాసంతోపాటు పంపాలి.
3. కలం పేరుకాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
4. పోటీకి పంపిన వ్యాసాలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవర్లు వ్యాసంతోపాటు పంపనవసరం లేదు.
5. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1982 దుందుభి ఉగాది వ్యాస రచన పోటీకి" అని కవరుమీద స్పష్టంగా రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా వ్యాసాలను ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకవర్గ నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
6. బహుమతి పొందిన వ్యాసాలను ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము.

**వ్యాసాలు చేరవలసిన ఆఖరు తేదీ : 28 ఫిబ్రవరి 1982**

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్సు నెం.712, విజయవాడ-520 010 కి వ్రాయాలి.

—ఎడిటర్

నంలో వుండటం కర్మని దాని భావన!

హఠాత్తుగా గుర్తొచ్చింది. రాత్రికి యింట్లో డిన్నరుందికదూ! అవును. డ్రెసప్ అవాలి. బద్ధకంగా వొళ్ళు విరుచుకుని బాత్ రూంలోకి నడిచాను.

టబ్‌లో "వేడి, చల్లని" నీళ్ళు కలిసి గోరువెచ్చనై నిండాయి. మిల్క్ పౌడర్ పల్చని మస్లిన్ క్లాత్‌లో నింపి, వొళ్ళంతా రుద్దుకున్నాను. ముఖం మీద మరింతగా మసాజ్ చేశాను.

కొలోన్ నింపిన నీటిలో - ఆఖరుకు — స్నానం పూర్తి చేసేసరికి ఒక గంటైన వుంటుంది. నాకు బాత్ టబ్ కంటె ప్రపంచంలో నచ్చిన వస్తువింకొకటి లేదు. హేపీగా గంటల్తరబడి నీళ్ళలో వుండగలను. ఇదిక్కడ సింగిల్ లగరీ!

చిన్నప్పుడు మా వూళ్ళో వుండేటప్పుడు, ఓసారి తుపానొచ్చింది. నాకపుడు పదేళ్ళు వుంటాయేమో. నాకు నడుముకి పైగా, భుజాలకి క్రిందుగా నీళ్ళు రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. అమ్మ చూడకుండా చేతులు నీళ్ళమీద చేరవేసి- ఆనందంగా నీళ్ళలో తేలిపోతోన్నట్లు ఫీలౌతూ ఎంతోసేపు తిరిగి వచ్చేసరికి- వీధి గుమ్మంలోనే అమ్మ- కాలి వెండిపటీ ఒకటి పోయిందనీ చీపురుకట్టతో సింగారించడమేకాక, ఆ బురద బట్టలకు సబ్బెక్కడ తేనే అని ఏడవడంతో తను ఏడుపు ఆపేసింది! అది నేకెడ్ పావర్టీ!!

ట్వీజ్ చేసిన అయ్‌బ్రోస్ మధ్య చిన్ని నల్ల బొట్టు పెట్టుకున్నాను. తెల్లని ఫారిన్ షిఫాన్ చీరమీద నీలి అలలు యెగసిన సముద్రంలాటి బోర్డరు, నీలిరంగు స్లీవ్ లెస్ చోళీ వేసుకున్నాను. ద్రాక్షగుత్తిలాటి డైమండ్స్ లాకెట్ వున్న సన్నని బంగారు గొలుసూ, ద్రాక్ష ఆకులాటి డైమండ్ నోస్‌రింగ్, మావారు రష్యా నుంచి తెచ్చిన నీలిరాళ్ళ ప్లాటినమ్ బ్రోచ్ అంచులు పైకితీసిన చీరకు ఫిక్స్ చేసి- అద్దంలో చూసుకుంటే, నాకు నేనే ముద్దొచ్చాను!

పాలరాతి బొమ్మలా- నీలాకాశంలో తెల్లమబ్బు తునకలా, వెన్నెల తీగలా, చంద్రుణ్ని ఓ ముక్క తీసుకున్నట్టో నాకు కవిత్వం రాదుగానీ- ఎంతో నన్ను నేనే మెచ్చేసుకునేంత బాగున్నాను!

క్రిందనుంచి మసాలాల వాసన నసాళానికి అంటుతోంది.

కోకోనట్ రైస్, మటన్ దో ప్యాజ్, ముర్గీ కాబాబ్స్, మొగలాయీ చాప్స్, జింజర్ చికెన్, మక్కా మకీనా రోటీ, ఆలూ రస్‌వార్, ప్రాన్ బిర్యానీ, క్రేబ్ కర్రీ - పాయసం, మరి కొన్ని స్వీట్స్.

ఫ్రూట్స్ .. ఎన్నో రకాల మెనూ. గెస్ట్స్ వస్తున్నారు. ఎవరికేం నచ్చుతుందో తెలీదు కదా!

అసలు ఎక్కామో, దిగామో తెలియనంత చక్కగా కటిన కాష్మీరియన్ కార్పెట్ పెడ్ స్టెయిర్ కేస్ దిగి, క్రింద డైనింగ్ హాల్ కు వచ్చాను.

అప్పటికే ఖాన్ అన్ని డిషెస్ ప్రిపేర్ చేసి సిల్వర్ డైనింగ్ సెట్ లో అమరుస్తున్నాడు కిచెన్లో.

మెద్రాస్ 'కపూర్స్'లో అపురూపంగా వున్న ఒకే ఒక అతి పెద్ద షాండలియర్ని నేనే సెలక్ట్ చేశాను. నక్షత్రాలు కోసుకొచ్చి వేలాడదీసినట్టున్న షాండిలియర్ దీపపు కాంతి క్రింద ఆర్టిస్టిక్ ప్లస్ అరిస్టోక్రటిగ్గావున్న ఆర్నమెంటల్ డైనింగ్ టేబిలూ, ఛెయిర్స్- వీటిని మెచ్చనివాళ్ళే లేరు

ఆయన తనకేసి చూపిస్తూ "జామి టేస్ అంటే టేస్టే!" అంటారు. అందరూ ప్రశంసిస్తూన్నట్టు తనుత దేకంగా చూడటం అలవాటే అయినా ఎప్పటికప్పుడు ఆనందం కలిస్తూనే వుంటుంది.

ఇల్లంతా అద్దంలా సర్దివున్నా మరోసారి పరీక్షగా చూశాను. సంతృప్తిగా తలాడించి కిచెన్లో ఖాన్. మంగి సరసాలు చూడనట్టు నళ్ళీ స్పైకి వచ్చాను.

వీధికి ఫేస్‌చేసివున్న హాల్లో నిల్చున్నాను. వెనీషియన్ బ్లైండ్స్‌నుంచి జల్లించి విరజిమ్మిన మంచుపిండిలా చల్లని సముద్రపుగాలి ముఖాన్ని తాకింది కాసేపలాగే శీతల వాయు స్పర్శ ననుభవిస్తూ నిల్చున్నాను.

"కాలుగలిన పిలి" అంటారిదే కా లు. ఈ యిల్లంతా అటునుంచిటూ, యిటునుంచటూ, పైకీ క్రిందికీ— ఎన్నిసార్లు తిరిగితే నాకు తోస్తుంది?

పిల్లికి కాలు కాలితే- కాలుగాలిన పిల్లి!

కోతికి ...?

కోతికి సహజంగానే కుదుపలేదు. శాఖా చంక్రమణం అలవాటుదానికి. దానికి మరి కాలు కాలితే కల్లు తాగితే? ఎలా వుంటుంది

పిచ్చి ఆలోచనలు!

దూరంగా కారు హెడ్‌లైట్ల వెలుగు— డిసెంట్ స్టార్స్‌లా. గబగబ పెదవుల రంగు సరిచూసుకుని క్రిందకు వస్తున్నాను

చీర కుచ్చెళ్ళు పాదాలమీద. కత్తిరించిన జుట్టు భుజాలమీద ఒద్దున గెంతులేసి ఒరిగి వెనక్కుపోయే అల్లా- కదుల్తూవుంటే- తమలపాకులాటి పాదాల గోళ్ళకు తామర పుష్పాల టిప్స్ అండ్ టోస్. తళతళనునే సన్నని నగిషీ బంగారు పట్టీలు అలంకారమై శోభించాయి!

*　　*　　*

"బీవుడూ బీవుడూ! ఎటెల్లిపోనా డప్పా బీవుడు?"

ఒలే సివాచెలం! దాన్ని కట్టేసీసుకుని ఓ దిక్కునెట్టేసుకోరాదేటే! అసలే కోతి నంజి. కుదురా కూరాకా? ఓ దిక్కున వుండి సత్తాదా, ఏటి!

"అదెక్కడికి పోతానే అప్పా! నన్నొగ్గిసి పోనానికి దానికి దిక్కేదంట! ఒలే బీవుడూ, బీవుడూ వోలి బీవుడో...."

సింహాచలం గొంతుకి బద్ధకంగా లేచాను. ఎపుడో నెంకువ వచ్చినా అలాగే వుండిపోయానింత సేపూ.

ప్రక్కకు తోశాను కిటికీ పరదా.

ఇలా చూడట మొక్కటే నా సరదా.

సింహాచలం భీముణ్ణి పట్టింది చివరకు. దాన్ని దువ్వింది. నీలం, పచ్చ. ఎరుపూ పెద పూసల దండ కంఠానికి చుట్టుకని. పీలికలైన తళుకు గుడ్డ ఒంటికి సింగారించి, వెలిసిపోయిన గిల్టు గాజులు చేతులకి వేసుకుని నీరు దిగిన ఒంటిరాయి ముక్కెరతో, ప్లాస్టిక్ గాజులు రింగులుగా- భీముణ్ణి చూస్తేనే నవ్వొస్తుంది.

అలంకరణ పూర్తయింది. ఇంక రిహార్సల్స్. ఉత్సాహంగా బాల్కనీలో కొచ్చాను.

"ఒలే బీవుడూ! డాన్సు కట్టవే!" సింహాచలం నన్ను చూడలేదు.

నాగేశ్వరీ వారి నవలా నవరత్నాలు!
ఆంధ్రుల అభిమాన రచయిత్రి
జొన్నలగడ్డ లలితాదేవి నవలామణిదీపాలు

| | |
|---|---|
| జీవన సంధ్యాలో ప్రణయరాగం (ఆదివారం వారపత్రిక సీరియల్) | రూ. 9.00 |
| శ్రీకమలంలో సిరిరాణి | రూ. 10.00 |
| వేసవి మల్లెలు | రూ. 10.00 |
| హృదయ వీణ | రూ. 10.00 |
| పద్మ పత్రం | రూ. 10.00 |
| విజయగీతిక | రూ. 10.00 |

కళాప్రపూర్ణ లత సాహిత్యం

| | |
|---|---|
| శత్రు బంధం | రూ. 15.00 |

గిరిజశ్రీ భగవాన్ రచన

| | |
|---|---|
| 'డామిట్! ఈ కథ మళ్లీ మొదటికొచ్చింది!' | రూ. 11.50 |

సీతాలక్ష్మ రాజ్ రచన

| | |
|---|---|
| స్పాంజి బొమ్మ | రూ. 9.00 |

నాగేశ్వరీ పబ్లికేషన్స్
కాళేశ్వరరావు రోడ్, సూర్యారావుపేట,
విజయవాడ-2

SUVARNA

## మల్లెపందిరి

### మూఢుడెవడు?

లప్స్యమాన ధనావేశాత్,
కృతలబ్ధ ధనవ్యయః।
త్రివర్గ విషయా విజ్ఞః
సమూఢ ఇతి కథ్యతే॥

లభించబోయే ధనాన్ని నమ్ముకుని ఉన్న ధనాన్ని వ్యయపరిచేవాడు, తన అవసరాలూ గడుపుకోలేక దానధర్మాలూ చెయ్యలేక, మూఢుడనబడతాడు.

—సౌభరి

"జోతిలస్మి సీర కట్టింది.
ఆ సీరకే సగ్గీసేసింది.... అల్ల జోతి
లస్మి...."

పాట మొదలెట్టింది. కోతి–భీముడు–ఆట కట్టింప !

కాళ్ళెగరేస్తూ అది ఆడుతూంటే సింహాచలం మురిసిపోతోంది.

"ఏదీ. దణ్ణవెట్టూ, అమ్మగారికీ దణ్ణం అయ్యగోరికి దణ్ణం."

"అద్గదీ బీవుడూ. గుడ్డు మారినింగు సెప్పే। ఆఁ– అలా కావొసే ఆఁఆఁ గుడ్డు మారినింగ్ సెకండియ్యి సెకండియ్యాసే ఇలాసెయ్యట్టీసుకుని వూపీసి సెకండిచ్చీ! ఆఁ!"

"ఒలే! ఈ సట్రం మీద కూకోయే. నానేవో విందిరాగ్రాందమ్మ ఎలా కూకుంటాదే అనీయ్‌గానే నువ్విలా కాలుమీన కాలీసుకుని కూకోయే! సట్రం మీదే. ఒవే విందులోంచి దువికి మొగ్గీసియ్. మొగ్గేనాయాల సట్రంలోంచి దూకే దొంగ ముండకాన! అలాగలా సూత్తావెటే మిడిగుడ్లేసీస్కుని!" గబుక్కున పైకి చూసింది నన్ను ఎగాదిగా.

పింక్ కలర్ నైటీలో వున్నానింకా. రవికెల్లేని వాళ్ళప్పల్ని మూమూలుగానే చూస్తుంటుగానీ. నేనే విచిత్రం దీనికి!

ఏమనుకుందో ఏమో, భీముణ్ని తీసుకుని బాల్కనీకి క్రిందుగా– కాంపౌండ్‌లో వచ్చింది. వాచ్‌మేన్ గేట్లోనే ఆపబోయి పైకిచూసి నేను చూపే కుతూహలానికి వూరుకున్నాడు.

సింహాచలం కోతి విద్యాప్రదర్శన మొదలుపెట్టింది.

"అమ్మగారికి దణ్ణవెట్టు.
"గుడ్డు మారినింగు సెప్పే!
"విందిరా గ్రాంధమ్మగార్లా కూకోయే!
"సెకండియ్యి.... సెకండు.

దానో షేక్‌హేండ్ చేసే గౌరవం మా వాచ్‌మేన్‌కి దక్కింది.

"ఎనకా ముందూ లేరు
ఇల్లూ వోకిలి లేవూ, ఎనకా ముందూ."

గబగబ బెడ్ రూంలోకి వెళ్ళాను. యమ్మెమ్ ఫోమ్ బెడ్ క్రింద – పరుపులా పరిచిన నోట్లు! తెలగా పెళపెళలాడుతోంటే బ్లాక్ మనీ అంటారు దీన్ని. పదికి తక్కువ విలువైన నోటే లేదు!

అందులోదే ఒక నోట్ తీసి పైనుంచే క్రిందికి విసిరాను. ఎగురుతూ క్రిందికి వస్తోన్న నోటుకూడా పరుగులు పెట్టింది సింహాచలం. మంగి రెండి చక్కెరకేళీలు భీముడి కందించింది. నోటు పుచ్చుకుని వెనక్కొచ్చి సింహాచలం దాన్ని నెత్తిన మొట్టి అది మిగిల్చిన రెండో పండు కొంగున కట్టుకొంది!

* * *

"జామీ! నా జామీ డాలీ! ఈ రోజు.... ఈ రోజే!" ఆయన నసుగుడుకి అర్థం తెలుసు.

"ప్లీజ్ డాళింగ్' నీకేం లోటు చెప్పు! ఒక్కసారి.... నామాట వినవా? ఈ ఒక్కసారికి...."

నా మనసు బాధగా మూల్గింది. కాదని చేయగల్గిందేమీ లేదు. ఈ జీవితానికి అలవాటుపడిపోయాను. ఫెన్త్ క్లాసు గట్టెక్కగలనో, లేనో అనుకునే నాకు–చిరగని పరికిణీ జీవితంలో ఒక్కసారైనా కట్టగలనా అనుకొనే నాకు అష్టయిశ్వర్యాలనూ అందించింది ఆయన! ఇంగ్లీష్ ట్యూటర్‌నీ, హిందీ మాస్టర్‌ని ఆఖరుకి ప్రొఫెసర్ దత్ గారి మిసెస్ దగ్గర జర్మన్ కూడా నేర్చుకునే సదుపాయాన్ని అన్నీ సమకూర్చింది ఆయనే!

నాకున్న ఎసెట్ అపురూపమైన రూపం ఒకటే. దానివల్ల ఏ గుమాస్తా మొగుడో కట్నంలేకుండా వచ్చి కాల్చుకుతినడం సాధ్యమయ్యేదేమో మహా అయితే– కాని యిల మహారాణిలా బ్రతకడం మాత్రం జరిగేది కాదు!

ఆ సాయంత్రం– మామూలే! క్లియోపాట్రాలా స్నానం, క్వీనాఫ్ బ్యూటీలా మేకప్ అన్నపూర్ణలా అందరికీ వడ్డించడం. నవ్వులరాణిలా అందర్నీ ఆహ్లాదపరచడం, రేరాణిలా కొందర్ని మురిపించడం.

* * *

పూర్తిగా మెలకువ వచ్చింది.

"ఒలే సివాచెలం! రేతిరంతా బీవు డొకటే యాగీ సేసీసినాది. దాని క్కాసింత వొణ్ణ వడీసి పోనేక పోనావేటి?" పైడితల్లి నిష్ఠూరమాడింది.

తొమ్మిదింటికి లేచి కుక్కిలో కూచుని ఆవులించింది సింహాచలం.

"ఆ. ఏటి, ఓ పూటకి సత్తాదా యేటి? అద్సరేగానపా. ఎన్టీవోడి సినేవాకి ఏం జలవొచ్చీసినారని! కూలో నిలుసునీ నిలుసునీ నడువు లట్టీసీస్కపోయినయ్. సందేళతే రెండో ఆటకి టికెట్లిచ్చీసినారు।"

"సివొల్లు బద్దక వెవరెంగంది గానీ,



మెరీనా
MELOTONE
2 బ్యాండ్ల
పోర్టబుల్ ట్రాన్సిస్టర్
తయారు చేయువారు
మెలోటోన్ రేడియో కం.
కలకత్తా-4
డిస్ట్రిబ్యూటర్
ఆంధ్రా ఎలక్ట్రానిక్స్
ఏలూరు రోడ్, విజయవాడ-2

ఒలే అది తప్పే! దానిమూలానేగదే నాలుగు డబ్బులొస్తావుంది. నేపోతే నీ మొగుణ్ణిన్ను వొగ్గేసీసి పోయిందుకు దానిమీనేగద బతికేస్తన్నవు. అదెటన్నా పోతే తెలుత్తాది."

"ఎడకెల్తాదేటి? సెట్టట్టుకు పోతే మాత్తరం పొట్ట నిండుద్దేటి? దానికీ అలాగైపోనాది. నాలుగ్గంత లేస్తదేదో ఏలికి కటం లేకుండా మింగిసీత్తంది!"

తల గోక్కొని రెండు పేలు తీసి చటుక్కున చంపింది వాటిని

కిటికీ కర్టెన్ లాగి, మంచం దిగుతూ.



# ఇంద్ర ధనువు

నింగి నిం దనువు గాంచి పొంగిపోవు నా హృదయము
చిననాడటులే యుండెను, పెరిగి మనిషినైన యిపుడు
నటులే యున్నది, మునుముందరుగుదెంచు వృద్ధదశను
అటులె యుండుగాక అటులె గతియింతునుగాక నేను.
చిన్నవాడె యగును తండ్రి పెద్దయైన మానవునికి;
ప్రకృతి సిద్ధమైన భక్తి బంధనమ్మె నా దినముల
నొండొంటిని కలిపి కట్టియుండుటయే కోరుదెను.

(My heart leapsup- Wordsworth)

అనువాదం : మల్లవరపు విశ్వేశ్వరరావు

"పాపం భీముడు!" అనుకున్నా. చింత పల్లి అడవినుంచి దాన్ని తెచ్చినపుడు అది నిజంగానే భీముడిలా వుండేది. తాదూర కంత లేదు, మెడకు డోలా అని సింహాచలం తెచ్చిన మొగుణ్ణి సాధించేది అప్పుడు పైడితల్లే సలహా యిచ్చింది.

"ఒలే! అణాయైన ఎట్టని మొగుణ్ణి వాగ్గేసిసి, దీన్నెట్టుకు బతికీయొచ్చే! నీకా ఎటుదిరిగీ వాళ్ళొంగదు! దానికి నాల్గు ఏక్సను నేర్పినావంతే నీ తిండి గడిసిపోతాది! దాన్ని మా తరంఒగ్గిబాను. తాగుబోతు మొగుణ్ణన్నా వొగ్గిగాని!" సింహాచలంకి తన్నుల ఋణం తీర్చేసి దాని తిట్ల ఋణం తీరిపోగానే మొగుడు కాస్తా వున్నదంతా తీసుకుని వుడాయిం చాడు

తిండిపెడ్తున్న ఋణానికి ఆ యింటికి అలవాటుపడిపోయిన భీముడే ఆడించి నటల్లా ఆడి, దానికి డబ్బులు సంపాదించి పెడుతోంది! పాపం, కోతి!

మెట్లు దిగబోతున్నాను. రాత్రి మా యింట్లో డిన్నర్ తాలూకు ఆర్భాటం పోయి. ఇల్లు ప్రశాంతంగావుంది నీట్‌గా.

ఎటొచ్చీ హేంగోవర్తో గెస్టులిద్దరు మిగిలిపోయారంతే!

"అయితే ఈ జామీ వైఫ్ కాదన్న మాట"

క్రింద డ్రాయింగ్‌రూమ్‌లో మాటలకు ఉలిక్కిపడి, రెయిలింగ్ పట్టుకుని ఆగి పోయేను.

"వైఫా పాడా! కీప్!"

"కీప్!" కీచుగా మరో కంఠం.

"ఆయన భార్యా,కుటుంబం డాబా గార్డెన్స్‌లో వుంటారు. ఆవిడ చాలా సంప్రదాయపు మనిషి. ఈ మన బిజినెస్ అలా పెరిగిపోవడానికి ఈవిడే కారణం...."

"అవును. ఉంచుకున్నా. పెంచుకున్నా లాభం వుండాలోయ్.... వైఫైతే యిలా ఎందుకు...."

గిరుక్కున వెనక్కు వెళ్ళిపోయాను.

ఉవ్వెత్తున లేచి- ఒడ్డుని దాటలేక వెనక్కుపోయిన అలల్లా- కన్నీళ్ళు గుండెలో పుట్టి అక్కడే యింకిపోయాయి!

బాల్కనీ గోడ నానుకుని బిగబెట్టుకుని దుఃఖాన్ని- నిల్చున్నాను. భీముడు చెక్క పెట్టెలోంచి నన్నుచూసి కిచ కిచలాడింది.

ఇందాకేగా దీని మీద జాలిపడ్డాను!

"దీనికీ, నాకూ తేడా ఏమిటి?"

సింహాచలానికి డబ్బు సంపాదించే సాధనం అది! ఆడించినట్లల్లా ఆడీ, గెంతీ, పెడితే తినీ, లేకపోతే మానీ....

నేనూ? నేనూ అంతే నన్ను మాట!

పూసల దండలు-వెలిసిన గుడ్డల్తో- భీముడు!

డైమండ్స్ షిఫాన్స్ ఆడంబరాల మధ్య నేనూ!!

ఇద్దరం తోలుబొమ్మలం!

పైడితల్లి జీడీలు, చేకోడీలు వున్న సీసాలు కొట్లో పేర్చుకుంటోంది. నా మనసులో ఊహ తెలిస్తే నిర్మొహమాటంగా అంటుంది.

"ఆడనంజి, మగ నంజికొడుకు అని ఏటీనేదే అందరూ కట్టపడల, సంపాయించుకోవాల గయిర్నంగా జమాయించి బతకాల. నేపోతే ఒకల్లమీద ఒకల్లు బతికేతారే!

"నా యాళ్ళారా సుకవని ముందు ఏడిత్తే బతుకంతేనే ఆ కోతి నంజిని సూడండి- ముందు కట్టేసి కొడితే గింజుకోనన్నా గింజుకునేది. బేటికిపోనానికి. యిప్పుడు సూడండి.తలుపు తీసి వొదిల్నా అది వొగ్గిసిపోదు. దానికీ వొల్లు వొంగదింది. సుకిన్మరిగిందాయె. నాలుగ్గెంతుల్తే కడుపు నింపీసుకుంటాందిగా!"

"జమునా! జీవితంలో ఎంత కష్టపడినా చివరి క్షణాల్లో మనకు అంతులేని తృప్తి నిచ్చేది- మన నిజాయితీ మిగిలినవన్నీ అశాశ్వతమమ్మా. నీతి మనకి కట్టుబాటు" అనె అమ్మ ఏ లోకంలో వుందో ఇపుడు.

ఆకాశంవైపు చూశాను ఉన్నట్టేవున్న ఆకాశం అసలు లేనే లేదట!

గోటికొనతో కన్నీటిని తుడుచుకున్నాను.

టిప్స్ అండ్ టోస్ పోలిష్ చేసిన గోటిమీద ఒకటే కన్నీటి చుక్క!

తామరాకుమీది నీటి బొట్టులా తళతళలాడింది!!

